## క్లుప్తంగా

### కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూముల పరిశీలన

**భానుపురి :** సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా శనివారం నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూములను ఎస్పీ రాహుల్‌హెగ్డే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీలు నాగభూషణం, రవి, ఏఆర్వో శ్యాంసుందర్ రెడ్డి తదితర పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వాముల పూజలు

**అర్వపల్లి :** అర్వపల్లితో పాటు వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారులు శనివారం స్థానిక శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 41 రోజుల పాటు దీక్షలు చేసి ఇరుముడులతో శబరిమలైకి వెళ్లనున్నట్లు స్వాములు తెలిపారు. ప్రతి రోజు ఆలయాలను సందర్శించి పూజా కార్యక్రమాలు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మల్లెబోయిన యాదగిరి, స్వాములు బైరబోయిన సంతు, శివమణి, లింగమల్లు, రాకేష్, వెంకన్న, లింగయ్య, అవిలయ్య, వినోద్, ప్రసాద్, అశోక్, హరీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

**భానుపురి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం కార్తీక మాసం మొదటి శనివారం భక్తులతో కళకళలాడింది. భక్తులు తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ మనసాని రామ్మూర్తి లక్ష్మి దంపతులు స్వామివారికి 108 లీటర్ల పాలతో తిరుమంజన స్నపనం అభిషేకం నిర్వహించారు. స్వామివారి గోవింద మాల దీక్షను స్వీకరించిన భక్తులు, అయ్యప్ప మాల దీక్ష స్వీకరించిన భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

### స్థానికుడిని గెలిపించండి

**నాగారం :** నియోజకవర్గ ప్రజలు స్థానికుడినైన తనను గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు కోరారు. శనివారం పేరబోయినగూడెం, నరసింహులగూడెం, కంచుగట్లగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగయ్య పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వెలిశాల గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాకయ్య, కొమ్ము సతీష్ గౌడ్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, వేణురెడ్డి అబ్బాస్ పాల్గొన్నారు.

**తెలంగాణ యూత్ అసోసియేషన్ మద్దతు**

**అర్వపల్లి :** కాంగ్రెస్ అభ్యర్థి సామేలుకు తెలంగాణ స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ మద్దతు తెలుపుతుందని ఆ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ రింగు రాంబాబు చెప్పారు. శనివారం అర్వపల్లిలో మాట్లాడారు.

**తుంగతుర్తి :** కొత్తగూడేనికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దొనకొండ రమేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ నకిరేకంటి విజయ్‌తోపాటు కొంత మంది శనివారం నల్లగొండలో కాంగ్రెస్‌లో చేరారు.

**నాగారం :** పసునూరుకు చెందిన బీఆర్‌ఎస్ మాజీ గ్రామ అధ్యక్షుడు మామిడి సోమయ్య శనివారం కాంగ్రెస్‌లో చేరారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

● తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్



మోత్కూరు : అనాజిపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



నాగారంలో ప్రచారం నిర్వహిస్తున్న కమల

**మోత్కూరు :** బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి తనను మూడోసారి ఆశీర్వదించాలని తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం బుజిలాపురం, కొండగడపతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బీటీ రోడ్లు, గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైయినేజీలు, వీధిదీపాలు, కమ్యూనిటీ భవనాలు, సాగు, తాగు నీరు లాంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా దళిత మోర్చా మున్సిపల్ అధ్యక్షుడు కందుకూరి ప్రశాంత్ బీజేపీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల యాదగిరిరెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నేవూరి ధర్మేందర్‌రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

**నాగారం :** తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన బీఆర్‌ఎస్‌ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి కిషోర్ సతీమణి గాదరి కమల అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆమె జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. నియోజకవర్గంలో గత 60ఏళ్లలో జరగని అభివృద్ధిని కేవలం 9ఏళ్ల కాలంలోనే గాదరి కిషోర్‌కుమార్ చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, దోమల బాలమల్లు, రాంరెడ్డి, సర్పంచ్ కుంభం కర్ణాకర్, కన్నెబోయిన మల్లేష్, నరేష్, చిప్పలపల్లి సోమయ్య, దేవరకొండ మురళి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ప్రచారం చేస్తున్న నాయకులు

**తిరుమలగిరి :** బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపిస్తాయని ఆ పార్టీ నాయకులు, 15వ వార్డు కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలతా రాముగౌడ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.

**తుంగతుర్తి :** ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని శనివారం మండల పరిధిలోని వెలుగుపల్లి, బండరామారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మామిడి వెంకన్న, మల్లేపాక రాములు, గడ్డం ఉప్పయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**మద్దిరాల :** ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చౌళ్లతండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్యా వెంకన్న, వడ్డాణం మధుసూదన్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**అర్వపల్లి :** గాదరి కిషోర్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలోని 15వేల దళిత కుటుంబాలకు దళితబంధు మంజూరవుతుందని బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ జిల్లా నాయకుడు బందెల అర్వపల్లి అన్నా రు. శనివారం అర్వపల్లిలో జరిగిన బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో మండల గ్రంథాలయ చైర్మన్ పందిరి యుగేందర్, ఎ స్సీసెల్ మండల అధ్యక్షుడు పొట్టిపాక సైదులు, బూర్గుల రాంబాబు, జీడి మహేష్, గంట యల్లయ్య పాల్గొన్నారు.

**కుంచమర్తిలో ప్రచారం..**

తుంగతుర్తి ఎమ్మెల్యేగా కిషోర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. ఎమ్మెల్యేగా కిషోర్‌ను గెలిపించాలని కోరుతూ కుంచమర్తిలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దుబ్బాక ఎల్లంరాజు, ఉగ్గం లింగరాజు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిక**

కాసర్లపహాడ్‌లో బొల్లం అవిలయ్య, కొంగల నర్సయ్యతోపాటు మరికొంతమంది శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఆ పార్టీ జిల్లా నాయకుడు బొడ్డు రామలింగయ్యయాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వెంకన్న, సాయిలు, లింగరాజు, తిరుపతయ్య, రాము, మహేష్, మధు, సైదులు, శ్రీను, శ్రీశైలం, సైదులు, గోవర్ధన్, సత్తయ్య, యాదగిరి పాల్గొన్నారు.

**కిషోర్ గెలవాలని ఆలయాల్లో పూజలు**

కిషోర్ గెలుపొందాలని శనివారం అర్వపల్లి, యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆలయాలను బీఆర్‌ఎస్ సోషల్‌మీడియా నియోజకవర్గ నాయకుడు బైరబోయిన రాకేష్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.



మద్దిరాల : చౌళ్లతండాలో..



అర్వపల్లి : కుంచమర్తిలో..



తుంగతుర్తి : వెలుగుపల్లిలో..

## మృతుడి కుటుంబానికి మంత్రి పరామర్శ

**చివ్వెంల :** గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వల్లభాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు తూముల ప్రకాశ్ హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. దీంతో అతడి మృతదేహాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సందర్శించి, భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్, షేక్ భాషా, తదితరులు పాల్గొన్నారు.



మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి

## జగదీష్‌రెడ్డితోనే తాళ్లగడ్డ అభివృద్ధి



సూర్యాపేట : 27వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత



సూర్యాపేట : 28వ వార్డులో ప్రచారం..

**సూర్యాపేట :** గత పాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని తాళ్లగడ్డను బంగారుగడ్డగా మార్చిన ఘనత మంత్రి జగదీష్ రెడ్డిదే అని సూర్యాపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి జగదీష్ రెడ్డి సతీమణి సునీత అన్నారు. శనివారం ఆమె సూర్యాపేటలోని తాళ్లగడ్డ 27, 29 వార్డుల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అధికార యావే తప్పా సూర్యాపేటలో ఏమీ చేసామో, ఏమి చేస్తామో చెప్పే దమ్ము కాంగ్రెస్ నేతలకు లేదని ఆమె అన్నారు. ప్రజలకు బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను వివరించారు. జగదీష్ రెడ్డి హయాంలోనే సూర్యాపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతామని తెలిపారు. సూర్యాపేట అభివృద్ధిని అడ్డుకోవడానికి మంత్రి జగదీష్‌రెడ్డికి వ్యతిరేకంగా ఏకమై వస్తున్న తోడేళ్ల మందను ప్రజలే తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గత రెండు మేనిఫెస్టోలను నూటికి నూరుశాతం అమలు చేసిన ఘనత దేశంలో ఒక్క కేసీఆర్‌దే అన్నారు. జగదీష్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఈ నెల 30న కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల దయాకర్ రెడ్డి, బైరు దుర్గయ్య గౌడ్, కక్కిరేణి నాగయ్య, సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ, శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించాలి..**

సూర్యాపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, 28వ వార్డు కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 28వ వార్డుతో పాటు పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సూర్యాపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత జగదీష్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఇండ్ల సురేష్, షేక్ నజీర్, పొన్నం సైదులు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారం..**

**చివ్వెంల :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, జెడ్పీటీసీ భూక్యా సంజీవ్ నాయక్, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట రూరల్ :** సూర్యాపేట అభివృద్ధికి అడ్డుపడే నాయకులను ఓడించాలని, అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపించిన మంత్రి జగదీష్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎండ్లపల్లిలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి జగదీష్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కుంట్ల సుదర్శన్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : ఎండ్లపల్లిలో..



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..

## కార్యకర్తలను ఆదరించే పార్టీ బీజేపీ



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సంకినేని

**సూర్యాపేట :** కిందిస్థాయి కార్యకర్తలను కూడా ఆదరించే పార్టీ కేవలం బీజేపీ మాత్రమేనని సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆత్మకూరు మండలం కోటినాయక్‌తండా, మిడ్తనపల్లి గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు సుమారుగా 200 మంది శనివారం ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంకినేని వారికి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో కోటినాయక్ తండాకు చెందిన రామచంద్రు, రమేష్, శ్రీను, బాలు, శారద, వసంత, మిడ్తనపల్లి గ్రామం నుంచి కాకులరాపు శంకర్ రెడ్డి, ఏనిగ మధుసూదన్ రెడ్డి, ఏనిగ మల్లారెడ్డి, బద్ధ కర్ణాకర్ రెడ్డి, బద్ధ మసిరెడ్డి, పరాల రాములు, నాయకులు, తదితరులు ఉన్నారు.

## బీజేపీ నాయకుల ప్రచారం

**తిరుమలగిరి :** తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను గెలిపించాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. అవినీతి రహిత పాలన అందించాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వై.దీన్‌దయాళ్, పట్టణ శాఖ అధ్యక్షుడు హన్మంతు యాదవ్, సరస్వతి, జ్యోతిరెడ్డి, సుభాష్‌రెడ్డి, యాకయ్య పాల్గొన్నారు.



తిరుమలగిరి : ప్రచారంలో పాల్గొన్న నాయకులు

## కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



లక్ష్మణ్ నాయక్ తండాలో ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

**చివ్వెంల :** కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అధికార పార్టీ మోసపూరిత మాటలతో రెండుసార్లు గెలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల కోసం అనేక అభివృద్ధి పనులు చేసిందని గుర్తు చేశారు. ఆరు గ్యారంటీ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామని, వీటితో పాటు ఇంకా అనేక పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు మార్పుని కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీలో చేరిన పలువురికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి, మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, చింతమళ్ల రమేష్, గుగులోతు నాగు నాయక్, వేములపల్లి వాసుదేవరావు, ఎల్కపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

**నడిగూడెం:** చెన్నకేశ్వాపురం గ్రామానికి చెందిన పంది మానస అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతోంది. వారిది పేద కుటుంబం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో శనివారం ఆమె భర్త నరేష్‌కు సహకార సంఘం చైర్మన్ గోసుల రాజేష్ రూ.5వేల సాయం అందజేశారు.

## అమిత్‌షా సమక్షంలో బీజేపీలో చేరిన 'జుట్టుకొండ'

**సూర్యాపేట :** సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభలో సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ సమక్షంలో కమలం పార్టీలో చేరారు. సత్యనారాయణకు అమిత్‌షా బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జుట్టుకొండ సత్యనారాయణ సూర్యాపేట మున్సిపాలిటీకి 1995లో టీడీపీ తరఫున, 2001లో బీజేపీ తరఫున వరుసగా రెండుసార్లు చైర్మన్‌గా వ్యవహరించారు. 2004లో జాతీయ స్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డును సైతం అందుకున్నారు. 1998లో అప్పటి మిర్యాలగూడ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచి లక్షకు పైగా ఓట్లు సాధించారు. కొంతకాలంగా బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్న ఆయన సరైన గుర్తింపు లేకపోవడం, బీజేపీతోనే సూర్యాపేట నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని తిరిగి ఆ పార్టీలో చేరినట్లు జుట్టుకొండ తెలిపారు.



## ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి



భానుపురి : సూర్యాపేట ఆర్వో కార్యాలయంలో ర్యాండమైజేషన్‌లో పాల్గొన్న అధికారులు



తుంగతుర్తిలోని ఆర్వో కార్యాలయంలో..

**భానుపురి :** అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో జనరల్ అబ్జర్వర్ బాల్ కిషన్ ముండా పర్యవేక్షణలో ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు ఆర్వో వీరబ్రహ్మచారి తెలిపారు. శనివారం నూతన మార్కెట్ యార్డులో ర్యాండమైజేషన్ అనంతరం పోలింగ్‌కేంద్రాల వారిగా ఈవీఎం బీయూ, సీయూ, వీవీ ప్యాట్‌లను వేరు చేసినట్లు తెలిపారు. వాటిని స్ట్రాంగ్ రూములో భద్రపరిచినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఓ శ్యాంసుందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** తుంగతుర్తి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా 14 మంది పోటీలో ఉన్నారని, ముందస్తుగా అదనపు బ్యాలెట్ యూనిట్లు కేటాయిస్తున్నట్లు తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుడు విజయ్‌నెట్కే అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో అభ్యర్థులకు, వారి ఏజెంట్లకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గానికి ర్యాండమైజేషన్ ద్వారా అదనపు బ్యాలెట్ యూనిట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గోదాముల్లో ఎఫ్ఎల్సీ పూర్తి చేసి ఈవీఎంల ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి, అసిస్టెంట్ ఎన్నికల అధికారి యాదగిరిరెడ్డి, డీటీ హరిశ్చంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## అవాంఛనీయ ఘటనలకు పాల్పడొద్దు

**నాగారం :** అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని నాగారం సర్కిల్ సీఐ శివశంకర్ అన్నారు. శనివారం రాత్రి పస్తాల, శాంతినగర్ గ్రామాల్లో ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రజలు క్షణికావేశానికి లోనై గొడవలు, తగాదాలు పెట్టుకోవద్దన్నారు. సామాజిక మాధ్యమాలను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ, రాజకీయంగా కానీ రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు జరిగితే సీ-వీజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఘర్షణలకు పాల్పడితే చర్యలు..**

**నూతనకల్ :** ఎన్నికల సమయంలో గ్రామాల్లో తప్పుడు సమాచారంతో ప్రజలను రెచ్చగొట్టి ఘర్షణలకు కారణమయ్యే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నరేష్ అన్నారు. శనివారం చిల్పకుంట్ల, వెంకెపల్లి గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రశాంత వాతావరణంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కోరారు.



పస్తాలలో మాట్లాడుతున్న పోలీసులు



నూతనకల్ : చిల్పకుంట్లలో..

## గెలిపించండి.. అభివృద్ధి చేస్తా

**అడ్డగూడూరు:** తుంగతుర్తి నియోజకవర్గంలో తనను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నా రు. శనివారం అడ్డగూడూరు మండల పరిధిలోని మంగమ్మగూడెం శివారులో పత్తి తీస్తున్నకూలీలను కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కూరాకుల వెంకన్న, చిర్రబోయిన హనుమంతు, రాము యాదవ్ పాల్గొన్నారు.



అడ్డగూడూరులో పత్తి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ అభ్యర్థి రామచంద్రయ్య

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే వజ్రాయుధం

**కోదాడఅర్బన్ :** ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే వజ్రాయుధమని, ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మండల విద్యాధికారి ఎండీ సలీం షరీఫ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో ఎస్ఆర్ఎం, న్యూవిజన్ పాఠశాలల విద్యార్థులు ఓటు హక్కుపై నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశం, రాష్ట్రం, మన ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలంటే ప్రజలకు సుపరిపాలన అందించే మంచి లక్షణాలు కలిగిన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్ రాజా, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.